




# డాక్టర్ కల్లం అంజి రెడ్డి మెమోరియల్ గా డీప్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ లెక్చర్

## - మూడవ ఎడిషన్ లెక్చర్ గా "ఛాంపియన్స్ డీప్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్"...

**హైదరాబాద్, మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)**

డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ('డాక్టర్ రెడ్డీస్') శాస్త్రవేత్త, వ్యవస్థాపకుడు, సామాజికవేత్త డాక్టర్ కె. అంజి రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వార్షిక ఉపన్యాస వేదిక 'డాక్టర్ అంజి రెడ్డి మెమోరియల్ లెక్చర్' మూడవ ఎడిషన్‌ను నిర్వహించింది. 'సైన్స్, సొసైటీ మరియు సస్టైనబిలిటీ' ప్రధానాంశంగా ఈ లెక్చర్ సెషన్.. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ వేదికగా 2023లో ఆయన జీవితం, వారసత్వపు మూల స్తంభాలను సూచించడానికి ప్రారంభించాయి. ఈ సంవత్సరం డాక్టర్ అంజి రెడ్డి మెమోరియల్ లెక్చర్‌ను సింగపూర్ క్యాన్సర్ సైన్స్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్‌లో ప్రసిద్ధ మెడికల్ ప్రొఫెసర్ అశోక్ వెంకిటరామన్ నేతృత్వంలో 'క్యాన్సర్ పుట్టుకను అణచివేయడం' అనే అంశంపై ప్రసంగించారు. గత రెండు దశాబ్దాలుగా BRCA జన్యువుపై తన పరిశోధనల ఆధారంగా, క్యాన్సర్ పురోగతిలో జన్యు నేపథ్యం, పర్యావరణ బహిర్గతం యొక్క పరస్పర చర్యను ప్రొఫెసర్ వెంకిటరామన్ హైలైట్ చేశారు. మూడవ ఎడిషన్ డాక్టర్ అంజి రెడ్డి స్మారక ఉపన్యాసం ఇస్తూ.., కణితిని అణిచివేసే మార్గాలు జన్యు సమగ్రతను ఎలా నిర్వహిస్తాయో, జీవక్రియ రుగ్మతలు మరియు హానికరమైన పర్యావరణ పరిస్థితులను రెండింటిలోనూ ఎలా కలవరపడతాయో ప్రొఫెసర్ వెంకిటరామన్ లోతుగా పరిశోధించారు. ఈ వినాశకరమైన వ్యాధిని ఎదుర్కోవడానికి జన్యుశాస్త్రం, నిర్మాణ జీవశాస్త్రం, రసాయన శాస్త్రం మరియు ఇమేజింగ్ వంటి బహుళ పరిశోధన నైపుణ్యాన్ని సమగ్రపరచడం ద్వారా క్యాన్సర్‌ను నియంత్రించే విధానాలను లోతుగా అర్థం చేసుకోవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడం యొక్క కీలకమైన ప్రాముఖ్యతను, క్లినికల్ ఫలితాలను మెరుగుపరచడంలో దాని పాత్రను కూడా ఆయన ప్రస్తావించారు. డాక్టర్ అంజి రెడ్డికి తన నివాళిలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, హైదరాబాద్‌లోని ఎల్. వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరరావు..., డాక్టర్ అంజి రెడ్డి కీలక పాత్రను, సైన్స్ పరిశోధనలతో ఆయన అనుబంధం సంస్థ అభివృద్ధితో పాటు వృద్ధిలో కూడా ఎలా గొప్ప ప్రభావాన్ని చూపిందో హైలైట్ చేశారు. డాక్టర్ రావు తనతో మధురమైన జ్ఞాపకాలు, పని నిబద్ధత, వారి స్నేహాన్ని ప్రతిబింబిస్తూ., సైన్స్, సమాజం, స్థిరత్వం పట్ల డాక్టర్ రెడ్డి యొక్క లోతైన నిబద్ధత పరిశోధన, సరసమైన ఆరోగ్య సంరక్షణ, దాతృత్వ, సేవా రంగాలలో శాశ్వత ప్రేరణగా ఎలా ఉందో నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ కో–చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. ప్రసాద్, డాక్టర్ రెడ్డీస్ చైర్మన్ సతీష్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

**శామీర్ పేట / మార్చి 18 ( ప్రజా కలం ప్రతినిధి ) :**



శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం తరఫున గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా శామీర్ పేట గ్రామానికి చెందిన పూర్ణచందర్– అర్చన దంపతులు,(భారత్ గ్యాస్) వారి కుటుంబ సభ్యులు, అలాగే ఘట్కేసర్ కు చెందిన మల్లికార్జున్ గౌడ్– లక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు హరి చందన, సిరి చందన, స్వామి గౌడ్– లత దంపతులు, వారి కుటుంబ సభ్యులు వర్ష, కీర్తి వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



# పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగం: పాలకృష్ణ.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 129 సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్లో ప్రాణాధర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్‌లో మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. స్వచ్ఛంద సంస్థల ఆసుపత్రులు ముందుకు వచ్చి పేదల నివసించే బస్తీల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు సేవ చేస్తే ఎప్పటికీ మరువరని గుర్తు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాఘవేందర్ గౌడ్, ప్రాణదార ఆసుపత్రి వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వాసవి మహిళా సమైక్య దశాబ్ది ఉత్సవాలు

**-మహిళలు రాజకీయ రంగంలో రాణించాలి**

**-బాల కార్మికుల నిర్మూలన, మహిళా సాధికారత, మహిళను చదివించడం ముఖ్య ఉద్దేశం**


**-మహిళలు ఆర్థికంగా ఎంతో ఓర్పుతో ముందుంటారు**

**-ఐవిఎంఎస్ వ్యవస్థాపకురాలు రాజ్యలక్ష్మి శ్రీధర్**

**నాగోల్, మార్చి18(ప్రజా కలం):**

ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమైక్య వ్యవస్థాపకులు అధ్యక్షులు ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్త ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి టీజీ వెంకటేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. గౌరవ అతిథులుగా ప్రముఖ గురు శంకర్ జి, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద గుప్తా నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారా యణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు నాయకులు మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ముఖ్యంగా వాసవి మహిళలకు ధైర్యం ఎక్కువ అని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ఎంతో శక్తి సామర్థ్యాలు అవసరమని ఈ సందర్భంగా ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్త ని అభినందించారు. మహిళలు రాజకీయంగా కూడా ఎదగాలని వారు ఆశించారు. అనంతరం రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్త మాట్లాడుతూ... ఈ





కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఘనవిజయం సాధించడానికి ముఖ్య కారణం వాసవి మహిళలే నని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. మహిళలు చట్టసభలలో కూడా రాణించాలని వారికి అవకాశాన్ని ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. మహిళలు ఆర్థిక రంగాలలో ఎంతో నేర్పుతో ముందుంటారని దానికి ఉదాహరణ పోపుల డబ్బా అని దాంట్లో దాచిపెట్టిన డబ్బులను తమ భర్తకు ఆర్థికంగా సహాయపడతానికి అందిస్తారని పేర్కొన్నారు. అలాంటి మహిళలు ఇంకా రాజకీయాల్లోకి వస్తే సమాజం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో మీరే ఆలోచించాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఐవీఎమ్ఎస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇప్పుడు 20 మంది పిల్లలకి సైకిలు పంపిణీ చేశామని కొందరి పిల్లలకి స్కూల్ ఫీజులు కూడా కట్టామని అన్నారు. మా ముఖ్య ఉద్దేశం మహిళల రాజకీయ ప్రవేశం కానీ రిజర్వేషన్ ప్రకారము మహిళలు కూడా రాజకీయాల్లో అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. బాల కార్మికల నిర్మూలన, మహిళా సాధికారత, మహిళలను గౌరవించడం, ఆడపిల్లలను చదివించడం ఐవిఎంఎస్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస గుప్తా, చికోటి ప్రవీణ్ కుమార్ , ప్రముఖ సినీ నటుడు పృద్వి తదితరులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# టీపీసీసీ లేబర్ సెల్ కార్యదర్శి గా శరగడం నర్సింగ రావు నియామకం



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందినటీపీసీసీ లేబర్ సెల్ కార్యదర్శిగా శరగడం నర్సింగ రావు నియామించారు. ఈ సందర్భంగా తనకు పదవి వచ్చేందుకు సహకరించిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, చైర్మన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈసందర్భంగా వారికీ ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మధ్యదాపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ... కష్టపడి పని చేస్తే కాంగ్రెస్ పార్టీ పదవులు తానంతట అదే వస్తాయని అందుకు తానే నిదర్శనమన్నారు. ఎల్లవేళలా కార్మికుల పక్షాన కృషి చేస్తానని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నిరంతరం కష్టపడి కార్మికులకు అండగా ఉండి సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తానని తెలిపారు.

# సొసైటీలకు వేయింగ్ మిషన్లు అందజేసిన ఏఎంసీ చైర్పర్సన్...

ఎల్లారెడ్డి మార్చి 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పరిధిలోని 8 సొసైటీలకు, 3 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మంగళవారం ఏఎంసీ చైర్ పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి తూకం వేసే యంత్రాలతో పాటు ప్యాడి క్లీనర్లు, పాలిషర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందజేసే మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠకులకు విజ్ఞప్తి

నిన్న అనగా 17–3– 2025 సోమవారం నాడు భద్రాచలం కోర్టులో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ 2019లో భద్రాచలం పోలీస్ స్టేషన్లో నమోదైన దోపిడీ కేసు కొట్టివేస్తూ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ తీర్పును మా పత్రికకు ప్రచురిం చించమని న్యాయవాది అవులూరి సత్యానా రాయణ సెల్ నెంబర్ :9989804539, తప్పుగా సమాచారం ఇచ్చినందుకు గాను నిన్న ప్రజాకలం పత్రికలో ప్రచురించడం జరిగింది. సమాచారం లోపం వలన వార్తను తప్పుగా ప్రచురించడం జరిగింది . అట్టి తప్పుడు కథనాన్ని మా ప్రజాకలం దినపత్రిక లో ప్రచురించినందున పాఠకులు మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భద్రాచలం వారి నుండి క్షమాపణ కోరుతున్నాము. ఇటువంటి తప్పుడు ప్రచురణలను భవిష్యత్తులో ప్రకటించబోమని తెలియజేస్తున్నాము.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష సంబరాలు

## నరేందర్ సేవలు అభినందనీయం - డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్

**సిద్దిపేట జిల్లా మార్చి 18.**
**ప్రజాకలం ప్రతినిధి**



సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ అధ్వర్యంలో మంగళవారం తెలుగు భాష సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ సర్ పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, కిచెన్ షెడ్, స్పోర్ట్స్ గ్రౌండ్ మొదలగు వాటిని పరిశీలించి చాలా బాగున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 6,7,8 తరగతులకు పద్యపఠన పోటీలు, బుర్రకథ పోటీలు, ధారాళంగా చదివే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు.. తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ సుమారు 7 వేల రూపాయల విలువైన మెమెంటోలు, పరీక్ష ప్యాడ్స్, వాటర్ బాటిల్స్, 300 మంది పిల్లలకు కన్సోలేషన్ బహుమతులను డిప్యూటీ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించి, తెలుగు భాష పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు. పద్యపఠన విభాగంలో 50 పద్యాలు, బుర్రకథ ప్రదర్శన, ధారాళంగా చదివే పోటీల్లో ఒక నిమిషానికి 50 నుండి 150 పదాల వరకు చదివారని అభినందించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహించి విజేతలకు, విద్యార్థులందరికీ బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్ ను అభినందిస్తూ పిల్లల అబివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు. తెలుగు భాష అభివృద్ధి కోసం మనందరం కృషి చేయాలని, తెలుగు భాష అమ్మ భాష అని, మాతృ భాషలో ఉన్న గొప్పతనం అందరూ తెల్సుకోవాలి అని అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ ముందుగా మాకు పూర్తిగా ప్రోత్సాహం అందిస్తూ మా వెన్నంటి ఉండి నిరంతరం విద్యార్థుల అబివృద్దికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కు ధన్యవాదములు తెలిపారు. పిల్లలందరూ చాలా ఉత్సాహంగా అన్నీ పోటీలలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. విద్యార్థులు అందరూ ఒకరితో ఒకరు పోటిపడి నేర్చుకున్నారని, ఈ పోటీల వల్ల చాలా మంది పిల్లల్లో చదవాలనే ప్రేరణ, కొత్త విషయాలను అభ్యసించాలనే ఉత్సాహం, పద్యాలు అభ్యసించాలనే కోరిక కలిగింది అని తెలిపారు. పిల్లలలో ఈ విధమైన పోటీతత్వం పెరగడం అనేది. తెలుగు భాష ఉపాధ్యాయుడుగా నాకు ఎంతో సంతోషదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి శివ ప్రకాష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ కలహాల వల్ల వ్యక్తి ఆత్మహత్య

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 18.

మద్యం మత్తులో కుటుంబ కలహాల వల్ల వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గూని ఎల్లం (40) వ్యవసాయం, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఎల్లం కూలి పనికి వెళ్లి వస్తూ మద్యం మత్తులో భార్య నవనీతతో గొడవ పడుతున్నారు. సోమవారం రాత్రి కూడా అదే విధంగా భార్యాభర్తలు గొడవపడ్డారు. కుటుంబ సభ్యులు రాత్రి భోజనం చేసి నిద్రించిన తర్వాత అర్ధరాత్రి ఎల్లం ఇంట్లో నుండి వెళ్లిపోయి వారి వ్యవసాయ పొలం వద్ద వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయ పొలాల వద్దకు వెళ్ళిన స్థానిక రైతులు గమనించి ఎల్లం ద్విచక్ర వాహనం పొలం వద్ద ఉంది. కానీ అతను కనబడడం లేదని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి ఎల్లం ఆచూకీ కోసం వెతకగా వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య నవనీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.



## 'విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ'

### - మల్లాయపల్లి ఎంపిపిఎస్ లో ఘనంగా 'స్వయం పాలనా దినోత్సవం'

ఎల్లారెడ్డి మార్చ్ 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరిగిందన్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో ఉన్న భయం, స్టేజ్ ఫీవర్ తొలగిపోయి, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా పాఠశాలలో నిర్వహించిన స్వయం పాలన దినోత్సవం లో ప్రధానోపాధ్యాయులు గా రోహిత్, ఉపాధ్యాయులుగా నవనీత, అవంతిక, సింధుజ, భానుప్రియ, విష్ణువర్ధన్, సుశాంత్, ఇందు, జస్వంత్, సౌమ్య వ్యవహరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో తాగునీటి సమస్యను తీర్చిన మున్సిపల్ అధికారులు....

ఎల్లారెడ్డి మార్చ్ 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ రెండోవార్డు పరిధిలోని బీసీ కాలనీలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని మున్సిపల్ అధికారులు పరిష్కరించారు. కాలనీ వాసులకు తాగునీటినీ అందించే బోర్లు ఎత్తి



పోవడంతో పలువురు కాలనీ వాసులకు తీవ్రమైన తాగు నీటి ఎద్దడి ఏర్పడింది. ఈ సమస్యతో పాటు కాలనీలో నెలకొన్న పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని ఇటీవల మున్సిపల్ కమిషనర్ మహేష్ ను కాలనీవాసులు కోరారు. వెంటనే స్పందించిన ఆయన స్వయంగా మున్సిపల్ ఏఈ వినోద్ తో కలిసి బీసీ కాలనీలో పర్యటించి తాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ ఎత్తిపోకుండా మరమ్మత్తు పనులను చేయించి, కాలనీ వాసులకు తాగునీటి సమస్యను పరిష్కరించారు. తమ కాలనీలో తలెత్తిన తాగునీటి సమస్యను తీర్చిన మున్సిపల్ కమిషనర్, అధికారులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సెస్సి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పికే నరేష్

ఎల్లారెడ్డి మార్చ్ 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన బిజెపి మండల




ప్రధాన కార్యదర్శి పీకే నరేష్ పరీక్ష సామాగ్రిని అందజేశారు. మంగళవారం గ్రామంలోని పాఠశాలలో జరిగిన ఫేర్వెల్ పార్టీలో ఆయన పదవ తరగతి విద్యార్థులకు పెన్స్, పెన్సిల్, ఎరైజార్, శర్ప్నర్, స్కేల్, ప్యాడ్స్, హాల్ టికెట్ కవర్ లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన పీకే నరేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర్ రెడ్డీ, పాఠశాల ఉపా ధ్యాయుల బృందం, పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యా యులు జోసెఫ్ రత్నకాంత్, గ్రామ యువకులు నిరంజన్ రెడ్డీ, సాయికిరణ్ యాదవ్, జైపాల్, కాశీరం యాదవ్, అరుణ్ రెడ్డీ, మహేందర్, సతీష్ తదితరుల పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా ఓటరు చైతన్యం పై ప్రజా చైతన్య కళా యాత్ర

భూదాన్ పోచంపల్లి
మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)




స్థానిక ఎన్నికలు ఓటరు చైతన్యం పై జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య కళా యాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం పోచంపల్లి మండల పరిధిలోని రామలింగంపల్లి గ్రామంలో ప్రజా చైతన్య కళాయాత్ర ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలో ప్రజాసమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలన్నారు. గ్రామ అభివృద్ధిని సాధించాలి అవకాశవాదులను, స్వార్థపరులను ఓడిద్దాం అని తెలిపారు. ప్రజానాట్యమండలి కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసం, కళా ప్రగతి కోసం అన్నారు. ప్రజల బాధలు గాథలను కళారూపాలతో ప్రదర్శిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తూన్నామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే పాలకవర్గాలకు పాటనే పోరాట ఆయుధంగా మలచి ముందుకు పోతుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటం నుండి నేటి సామాజిక అంశాలపై పోరాటాల వరకు తెలుగు నేలపై ప్రజానాట్యమండలి పాత్ర అద్వితమైనదన్నారు. అక్షరాస్యత ఉద్యమంలో వేలాది మంది కళాకారులు లక్షలాది మంది నిరక్షరాస్యులకు అక్షర దీపాలై వెలుగు నింపారన్నారు. ప్రజల్లో ఉన్న అంద విశ్వాసములను సామాజిక అసమానతలు రూపుమాపుతూ నిత్యం ప్రజల గొంతుకై ముందుకు పోతుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు నిస్వార్థంగా నిజాయితీగా ప్రజలకు సేవ చేసే ప్రజా నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఓటర్లను కొనుగోలు చేసి మద్యంతో గ్రామాల్లో ఏరులై పాలించి గెలిచి గెద్దనక్కి మనల్ని దోచుకు నేందుకు పాలకులు కొందరు చూస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు ,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు ,అధ్యక్షులు గంటెపాక శివకుమార్, , గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్ ,మధు , భిక్షపతి ,చాముండేశ్వరి ,నరసమ్మ, చింటూ ,సంపత్ ,ఉదయ్ ,నరేష్, రాములు ,పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ఉపయోగించుకోవాలి







మేడ్చల్ జిల్లా, కలెక్టరేట్ /
మార్చి 18 ( ప్రజా కలం ప్రతినిధి ):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ఉపయోగించుకొని ఎస్సీ వర్గ ప్రజలు సమాజంలో మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుకొనెందుకు, ఆర్థిక ప్రయోజనాన్ని పొందేవిధంగా అవగాహన కల్పించాలని షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కు విచ్చేసిన షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి జాతీయ కమీషన్ డైరెక్టరు జి.సునిల్ కుమార్ తో కలిసి కమీషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ హాజరయ్యారు. షెడ్యూల్డ్ కులాలకు హక్కుల పరిరక్షణ చట్టం, ఎస్సీలు నిరాదరణకు గురైన సందర్భంలో అనుసరించాల్సిన విధివిధానాలు, బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం కోసం రూపొందించిన చట్టాల అమలు తీరును కమీషన్ సభ్యులు శాఖల వారిగా సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ, వడ్డీ లేని రుణాల పథకాలు ఎస్సీ వర్గాలకు అందేలా ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ప్రభుత్వం అందించే ఎక్కువ సబ్సిడిరుణాల గురించి ఎస్సీ మహిళలకు అవగాహన కల్పించి పారదృకత పాటిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా స్వయం ఉపాధి కై చిన్న కుటీర పరిశ్రమలు నెలకొలిపేందుకు ఔత్సాహిక యువతను ప్రేరేపించాలని సభ్యులు సూచించారు. ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో విద్యార్థులకు మెను చార్ట్ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా అని సభ్యులు అడిగి తెలుసుకున్నారు. సభ్యులు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందించే పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిపుల ద్వారా జిల్లాలో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్నారని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మెడిసిన్, ఇంజనీరింగ్ విద్యార్థులకు అందించే స్కాలర్ షిప్పులు ఆలస్యమైనట్లయితే విద్యార్థుల అడ్మిషన్ లలో ఇబ్బంది కలుగకుండా కాలేజీల యాజమాన్యానికి, స్కాలర్ షిప్ ద్వారా ఫీజు చెల్లిస్తామని లిఖితపూర్వకంగా లేఖలను అందజేయాలని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారికి సూచించారు. కేంద్రప్రభుత్వం అందించే పథకాల పై ప్రజలలో అవగాహన లేకుండా పోతుందని,ఈ పథకాల పై ప్రజలలో అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సభ్యులు సూచించారు. క్రమం తప్పకుండా బ్యాంకర్స్ మీటింగ్ నిర్వహించి లబ్దిదారులకు రుణాలు అందించే విధంగా లీడ్ బ్యాంక్ మేనేజరు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులలో కుల ధృవీకరణ సర్టిఫికెట్ లేనందువల్ల జాప్యం కలుగకుండా సంబంధిత తహాసీల్దారు ధృవీకరణ పత్రాలను త్వరితగతిన అందించాలని సూచించారు. అట్రాసిటి కేసులలో ఎఫ్ ఐ ఆర్ బుక్ చేసి బాధితులకు అందించే ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించి వారికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను సూచించారు. ఎక్సైజ్ శాఖ ద్వారా మద్యం దుకాణాలు ఎస్సీ వర్గాలకు కేటాయించిన వాటిని ఎస్సీలకు మాత్రమే అందించాలని, వారు ఇతరులకు అమ్ముకుంటే వారి పై చర్యలు తీసుకోవాలని, ఎస్సీలకు కేటాయించిన వాటిని ఎస్సీలకే అందించేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారికి సభ్యులు సూచించారు. అంతకు ముందు జిల్లా లో అమలవుతున్న పథకాలలో ఎస్సీలకు అందించే వివరాల శాతాలను జాబితాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు కమీషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ కు వివరించారు. ముందుగా కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ పోలీసు వందనం స్వీకరించారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, జాతీయ కమీషన్ డైరెక్టరు జి.సునిల్ కుమార్లను జిల్లా కలెక్టరు గౌతం శాలువ, మెమెంటోలతో సత్కరించారు.

ఈ సమావేశంలో మల్కాజ్గిరి, మెడ్చల్ డి సి పిలు పద్మజ, కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓలు శ్యాంప్రకాష్, ఉపేందర్ రెడ్డి, ఎసిపిలు, పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ తిమ్మక్ పల్లి వ్యవసాయ పొలాలలో పులి సంచారం: రాయపోల్ ఎస్సై రఘుపతి



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 18.

రాయపోల్ – తిమ్మక్ పల్లి గ్రామాల మధ్య ఉన్న గల్వాని చెరువు ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి రెండు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ – తిమ్మక్ పల్లి గ్రామాల మధ్య ఉన్న గల్వాని చెరువు ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లుహౌచెరువు పక్కన వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు తెలిపారు. చిరుత పులి ఎప్పుడు ఒకే చోట నివాసం ఉండదని తరచూ తిరుగుతుంటుందని తెలిపారు. గల్వాని చెరువు దగ్గరగా వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు గొర్రెలు, మేకలు, పశువులను పోలాల వద్ద ఉంచకుండా ఇండ్లలోకి తీసుకొచ్చుకోవాలన్నారు. రాయపోల్ – తిమ్మక్ పల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ, పోలీస్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులెవరూ పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శశికాంత్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 18.

రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అర్హులందరికీ కాంగ్రెస్ పార్టీ పెద్దపేట వేస్తుందని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శశికాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రోజున బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ప్రతి ఒక్క నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## చేపల వల కాలుకు చిక్కుకొని వ్యక్తి మృతి.

నిజామాబాద్, మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)

భీంగల్ పోలీసులు పేర్కొన్న పత్రికా ప్రకటనలో పిర్యాదు ఎల్లల సిద్ధపల్లి లక్ష్మి భర్త చిన్న గంగాధర్, బాబాపూర్ గ్రామం వారి పిర్యాదు ఏమనగా ఫిర్యాది అన్న (మృతుడు) తోపారం బోర్రన్న తండ్రి గంగారం, వయసు: 49 సంవత్సరాలు, సిద్దాపల్లి గ్రామం, భీంగల్ మండలం గారికి పెళ్ళికానందున ఒంటరిగా సిద్దాపల్లి గ్రామం నందు నివసిస్తున్నాడు. ప్రతిరోజు చేపలు పట్టి జీవన ఉపాధి సాగిస్తాడు. రోజు వారి లాగే తేదీ 18.03.2025 ఉదయం 11 గంటల సమయంలో పందిరి నాగేష్, తోపారం గంగాధర్ లతో కలిసి మృతుడు సిద్దపల్లీ చెరువులో చేపలు పట్టడానికి వెళ్ళినాడు. అందాజా సమయం మధ్యానం 1:30 గం,, చేపలు పట్టే సమయంలో ప్రమాదవశాత్తు చేపలు పట్టే వలలో చిక్కుకొని నీటిలో మునిగి చనిపోయినాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు భీంగల్ ఎస్సై జి. మహేష్ తెలిపారు.



## ఇష్టపడి చదివితే విజయం మీదే

నిజామాబాద్, మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రతి సబ్జెక్టును కష్టపడి కాక ఇష్టపడి చదవాలని అప్పుడే విజయం





మీ సొంతం అవుతుందని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్ అన్నారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మనోధైర్యం అందించారు. ఇది పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని కోరారు. మంగళవారం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందించడం జరిగింది. విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లా పరీక్షలకు 9 మంది గైర్హాజరు

నిజామాబాద్, మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ విశ్వవిద్యాలయంలో న్యాయ కళాశాలలో మంగళవారం నుండి ఎల్.ఎల్.బి.,ఎల్ ఎల్ ఎం మూడవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినాయి. ఈ పరీక్షలను వైస్ ఛాన్సలర్ ఆచార్య టీ.యాదగిరి రావు ఆకస్మిక తనిఖీ చేసి పరీక్షల ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. తనిఖీల్లో న్యాయ



కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న రాణి. అడిషనల్ కంట్రోలర్ డా. టి. సంపత్ పాల్గొన్నారు. పరీక్షలకు 42 మంది విద్యార్థులకు 33 మంది విద్యార్థులు హాజరయ్యారు. (09) మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## నందిపేటలో అనుమతి లేని పాఠశాలలో అడ్మిషన్లు నిలిపివేయాలని వినతి:


నిజామాబాద్, మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)

నందిపేట మండలంలో నిర్మాణంలో ఉన్న ఎస్ఎస్ఆర్ ప్రైవేట్ పాఠశాలకు అనుమతి లేకుండానే అడ్మిషన్లు ప్రారంభించారని విద్యార్థి జన సమితి నాయకులు ఆరోపించారు. ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకుని, పాఠశాల అనుమతులను రద్దు చేయాలని మండల ఎంఈఓ, ఎమ్మార్వోలకు వినతిపత్రం అందజేశారు.విద్యార్థి జన సమితి రాష్ట్ర కార్యదర్శి తులసి రామ్ మాట్లాడుతూ, పూర్తి కాకున్నా భవనానికి అనుమతులు ఇవ్వడం విద్యా నిబంధనలకు విరుద్ధమని, తగిన అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేపట్టడం విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారుతుందన్నారు. వెంటనే ఈ స్కూల్కి ఇచ్చిన అనుమతులను రద్దు చేసి, విద్యార్థుల అడ్మిషన్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రణధీర్, చరణ్, భాను ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు




## ఎస్పీ ని కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ఎల్లారెడ్డి మార్చ్ 15 ప్రజా కలం ప్రతినిధి : కామారెడ్డి జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీ రాజేష్ చంద్రను మంగళవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కామారెడ్డి పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ గౌడ్, టౌన్ ఉపాధ్యక్షులు సంఘ గౌడ్, కార్యదర్శి కూచి పెంటయ్య, రామారెడ్డి ఇంచార్జ్ దినేష్, తదితరులు పాల్గొన్నారు.




# డైట్ ఫీజుల డబ్బులకు మాయ రోగం వచ్చిందా?

## 1600 ×300=4,80,000 సంవత్సరానికి 5లక్షలు స్వాహా ?

నిజామాబాద్ మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)

గత 33 సంవత్సరాల నుంచి డైట్ కళాశాలలో తిష్ట వేసిన డైట్ ప్రిన్సిపల్. బదిలీపై పంపరు, డైట్ ను అభివృద్ధి పరచరు. మోనార్కుల వ్యవహరిస్తూ విద్యార్థులను నిత్యం పీడిస్తూ తనకు నచ్చినట్లుగా వ్యవహరించడం కళాశాల ప్రిన్సిపాల్ కి చెందుతుంది. గత 30 సంవత్సరాల నుండి డైట్ కు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ కూడా అందుబాటులో లేదు. ఇదిలా ఉండగా ప్రతి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థుల దగ్గర నుండి 2285/- రూపాయలు ఫీజు రూపంలో తీసుకోవడం జరుగుతుంది. ఫీజు రూపంలో తీసుకున్న డబ్బులలో లైబ్రరీకి , సైకాలజికల్ ల్యాబ్ , గార్డెనింగ్, గేమ్స్, కల్చరల్, ఫస్ట్ ఎయిడ్, క్షేత్ర పర్యటన, స్టూడెంట్ డిపాజిట్, మొదలగు వాటి పైన ఖర్చు పెట్టవలసి వస్తుంది. కానీ ఇప్పటివరకు డైట్ లైబ్రరీలో కొత్త పుస్తకాలు కొన్న జాడలేదు. విద్యార్థులు ఇప్పటివరకు




సైకాలజికల్ ల్యాబ్ తెరవలేదు, సైకాలజికల్ ల్యాబ్ ఎలా ఉంటదో విద్యార్థులకు తెలియదు. గార్డెన్ ఏర్పాటు కోసం ఇప్పటివరకు ఒక్క రూపాయి ఖర్చుపెట్టిన పాపం లేదు. ఇప్పటివరకు ఏ ఒక్క బ్యాచ్ ను కూడా ఫీల్డ్ ట్రిప్ ( క్షేత్ర పర్యటన) కోసం తీసుకెళ్లింది లేదు. విద్యార్థులు వ్యక్తిగతంగా 100 రూపాయలు డిపాజిట్ చేస్తారు. డిపాజిట్ చేసిన డబ్బులు ఏ ఒక్క విద్యార్థి తిరిగి ఇవ్వబడలేదు. ఎవరైనా విద్యార్థి అడిగే ప్రయత్నం చేస్తే వ్యక్తిగత కక్షసాధింపు చర్యకు దిగడం విద్యార్థులను వేధించడం డైట్ ప్రిన్సిపాల్ కు అలవాటయిపోయింది. ప్రస్తుతం ఉర్దూ మీడియంలో ఎస్ జి టి అర్హత కలిగిన ఉపాధ్యాయులచే శిక్షణ నివ్వడం హాస్యాస్పదం ! స్కూల్ అసిస్టెంట్ అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఎందరో ఉన్న వారిని డైట్లో డిప్టేషన్ తీసుకోకుండా ఎస్జీటీలను తీసుకోవడం వెనకాల మతలబు ఏమిటి ? గతంలో డైట్ ప్రిన్సి పాల్ పై అనేక ఆరోపణలు వచ్చిన, పత్రికల్లో వార్తలు వచ్చిన చర్యలు తీసు కోలేదు. ప్రతి సంవత్సరం సుమారుగా ఐదు లక్షల వరకు మాయమైతున్న విద్యార్థుల ఫీజు పైసలను స్టాఫ్ తో కుమ్మక్కై పందికొక్కుల మింగుతున్న వైనం కండ్లకు కనబడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఎవరి అండ తోటి డైట్ ప్రిన్సిపాల్ ఇలా వ్యవహరిస్తున్నాడు. ఎమ్మెల్యేలు, మంత్రుల అండదండలు ఉన్నాయా వారికి కూడా ముడుపులు ముడుతున్నాయా అనే సందేహన్ని లోకం కోడై కూస్తున్నది. 33 సంవత్సరాల నుంచి డైట్లో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులు ఫీజు రూపంలో కట్టిన డబ్బులను మాయం చేసి పందికొక్కుల మింగిన డైట్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోని డైట్ విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించే విధంగా చేయాలి.

## అక్రమంగా ఖడీలు పాతుతున్న దృశ్యం

**-అధికార పార్టీ బలంతో దౌర్జన్యం**

**-ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో అన్యాయం**

**-న్యాయం చేయాలంటూ మహిళా రైతు వేడుకోలు**



యాదగిరిగుట్ట , మార్చి 18 ( ప్రజా కలం ప్రతినిధి)

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన మహిళ రైతు వగల కళ్యాణి శివకుమార్ తన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండతో తన వ్యవసాయ భూమిని అన్యాయంగా దౌర్జన్యం చేస్తూ గొల్లన ఐలయ్య అనే వ్యక్తి కబ్జాకు ప్రయత్నిస్తున్నాడని న్యాయం చేయాలని కోరుతూ మీడియా ద్వారా అధికారులను మొరపెట్టుకున్నారు. దూది వెంకటాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని అయితే 74, 75 సర్వే నెంబర్ లో కొలిపాక రమేష్ దగ్గర నుండి కొనుగోలు చేసిన ఎకరం భూమిని అకారణంగా కబ్జా చేస్తూ కడీలు పాతుతున్నాడని అదేమిటని ప్రశ్నిస్తే దౌర్జన్యానికి పాల్పడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండతో ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై గొల్లెన ఐలయ్యను వివరణ కోరగా తనకు సంబంధించిన వ్యవసాయ భూమిలోనే హద్దులు పాతుకుంటున్నట్లు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

## రేణుశ్రీ అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

యాదగిరిగుట్ట, మార్చి 18 ( ప్రజా కలం ప్రతినిధి)

రాజపేట మండలం వాసులు సామల సురేష్-వాణి ల కుమార్తె సామల రేణుశ్రీ సోమవారం సాయంత్రం హైదరాబాదు శిల్పారామంలో ఇందిరా మహిళ శక్తి సందర్భంగా శిల్పారామం లో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలో పేరిణి నృత్యం నిర్వహించినారు. ఈ నృత్య ప్రదర్శనలో రేణుశ్రీ అత్యద్భుతంగా చేసిన పేరిణి నృత్యం అందరిని ఆకట్టుకుంది. అలరించింది. ఈ సందర్భంగా రేణుశ్రీ పేరిణి నృత్యానికి అకర్షితులైన మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ కమిషనర్ పలువురు ప్రముఖులు అభినందించినారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ పేరుమాండ్ల సంతోష్ కుమార్. రేణుశ్రీ తల్లిదండ్రులు సామల సురేష్ వాణి లు, వై వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి రేణుశ్రీ కి పలువురు ప్రముఖులు స్నేహితులు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు ఈ సందర్భంగా చిన్నారి రేణుశ్రీ అభినందించి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపింది.



## ఓటర్ల జాబితా పై అఖిలపక్ష నాయకులతో సమావేశం



యాదగిరిగుట్ట, మార్చి 18 (ప్రజకలాం ప్రతినిధి)

రాజపేట మండలం అఖిలపక్ష నాయకులతో మంగళవారం ఇన్చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి ఓటర్ల జాబితా నమోదు విషయంలో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 30 వరకు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న రాజపేట మండల వాసులు ఓటు బదిలీ విషయంలో నిబంధనల ప్రకారమే బదిలీ చేయాలని, గత ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో మండలంలో ఓటు వేసిన వారే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, దాచేపల్లి శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, ఎర్రగోకుల జస్వంత్ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

నిజామాబాద్, మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)

ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు,



నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు. మొత్తం 125 మందికి మంజూరు కాగా, వారిలో 25 మంది ఇళ్ల నిర్మాణాలను చేపట్టారని అధికారులు తెలిపారు. మిగితా లబ్ధిదారులు కూడా సత్వరమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని లబ్ధిదారులు గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు అందరూ సకాలంలో నిర్మాణ పనులు చేపట్టి ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు.



## నిజామాబాద్ నుండి సిద్దిపేటకు బస్సులు : డిపో మేనేజర్

**-నిజామాబాదు నుంచి కామారెడ్డి మీదుగా**

**-నూతనంగా ఎలక్ట్రికల్ ఎక్స్ప్రెస్ బస్సులను నిజామాబాద్ - 2 డిపో నుండి నడుపుతున్నారు.**

నిజామాబాద్, మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)

నిజామాబాదు నుంచి కామారెడ్డి మీదుగా సిద్దిపేట వరకు నూతనంగా ఎలక్ట్రికల్ ఎక్స్ ప్రెస్ బస్సులను నిజామాబాద్ - 2 డిపో నుండి నడుపుతున్నారు. ప్రయాణీకుల సౌఖర్యార్థం నిజామాబాద్ నుండి సిద్దిపేటకు ప్రతిరోజూ ఆరు ట్రిప్పులు నడుపుతున్నట్లు నిజామాబాద్ 2 డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. ఉదయం 05.45 గంటలకు నిజామాబాద్ నుండి మొదటి బస్సు బయలుదేరుతుందన్నారు. తర్వాత 06.30, 07.15 గంటలకు, మాధ్యాహ్నం 2.15, 3.15, 3.45 గంటలకు సిద్దిపేటకు బస్సులు నడుస్తాయన్నారు. అలాగే, సిద్దిపేట నుండి నిజామాబాద్ కు కూడా ఆరు ట్రిప్పులు నడుపుతున్నామన్నారు. సిద్దిపేట నుండి బయలుదేరే బస్సుల టైమింగ్స్ ఇలా ఉన్నాయి. 09.30, 10.15, 11.00, 18.00, 19.00, 19.30 గంటలకు నడుస్తాయని అధికారులు తెలిపారు. ప్రయాణీకులు ఈ అవకాశము సద్వినియోగం చేసుకుని సురక్షిత, సుఖవంతమైన ప్రయాణాన్ని పొందాలన్నారు. టీజీఎస్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సంస్థ అభివృద్ధికి సహకరించగలని నిజామాబాదు 2 డిపో మేనేజర్ సాయన్న కోరారు.

# ఆస్థి పన్ను బకాయిల వసూళ్ల వివాదం

-లక్షల్లో బకాయిలు ఉన్నవారిని కన్నెత్తి చూడని అధికారులు

-సాధారణ ప్రజల బకాయిల కోసం మాత్రం రచ్చ రచ్చే

-అయిదు వేల బకాయి కోసం హంగామా

-వసూళ్ల కోసం పది మంది స్పెషల్ టాస్క్ ఫోర్స్

-చేయి కోసుకొని నిరసన -గాజులపేట లో ఘటన





నిజామాబాద్ మార్చి 18
(ప్రజా కలం ప్రతినిధి ముదస్సర్ అలీ)


మార్చి నెలాఖరు లోగ నిర్దేశిత లక్ష్యం మేరకు ఆస్థి పన్ను వసూళ్లు చేసుకోవడానికి మున్సిపల్ యంత్రాంగం దూకుడు పెంచింది.కానీ ఏళ్ల తరబడిగా పేరుకు పోయిన మొండి బకాయి ల జోలికి వెళ్లకుండా సాధారణ ప్రజల బకాయిల కోసం సైతం రచ్చ చేస్తుండడం తో వివాదాలు తలెత్తుతున్నాయి. తాజాగా నగరంలోని గాజులపేట్ లో నరేందర్ అనే వ్యక్తి ఇంటికి బకాయి వసూళ్ల కోసం పది మంది స్పెషల్ టాస్క్ ఫోర్స్ వెళ్ళింది. వెంటనే బకాయి కట్టాలంటూ ఇంటి ఓనర్ నరేందర్ ను దబాయించారు. అయ్యో మర్చి పోయా సార్ నాలుగైదు రోజులు గడవు ఇవ్వండి అంటూ మోర పెట్టుకున్నాడు. అయినా నా బకాయి అయిదు వేల రూపాయలే కదా అన్నాడు ఎహే ఉన్నపలంగా కట్టాలంటూ వారు ఓవర్ యాక్షన్ చేయడంతో అసహనం కు గురైన నరేందర్ బ్లేడ్ తెచ్చుకొని ఎడమ చేతిమీద గట్ల వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. బకాయి వసూళ్ల కోసం వచ్చిన మున్సిపల్ అధికారులు వ్యవహరించిన తీరును స్థానికులు సైతం నిరసించారు.

దీనితో చేసేది లేక వెనుదిరిగారు. సరే బకాయి వుంటే డిమాండ్ నోటిస్ ఇచ్చి ఒత్తిడి చెయ్యాలి క ముఖ్యంగా నగరంలో కొందరు రాజకీయ వ్యాపార ప్రముఖులు ఆస్థి పన్నులు చెల్లించే విషయంలో మొండికేస్తున్నారు. అనేక మంది బడా నేతల ఇండ్లకు టాక్స్ చెల్లించ కుండా కాలయాపన చేస్తున్నారు. ఇలాంటి వారి విషయంలో ఇలాంటి పౌరుషం ఎందుకు చూపలేక పోతున్నారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి గత పదేళ్లుగా డైరెక్ట్ ఐ ఏ యస్ లే కమిషనర్ లు గా పనిచేస్తారు వేరెవ్వరు బడా నేతల ఆస్థి పన్ను బకాయి వసూళ్ల కోసం కనీసం కన్నెత్తి కూడా చూడలేదు.

సాధారణ ప్రజలు వ్యాపారుల బకాయి విషయంలో మూకుమ్మడిగా వెళ్లి రూల్స్ పేరుతొ బెదరగొట్టి హంగమా చేసి వసూళ్లు చేసుకోవడం మున్సిపల్ అధికారులకు ఆనవాయితీ వస్తున్నదే.



# కబ్జా కోర్ల నుండి పాపయ్య కుంట ను కాపాడాలి:బిజెపి





ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేటలోని పాపయ్య కుంట పరిసరాలలో కబ్జాదారులు కబ్జాకు ప్రయత్నిస్తున్నారని తెలిసి మంగళవారం నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పాపయ్య కుంట చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఈసందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ... 2013 కు పూర్వం దాదాపు 11 ఎకరాల పైచిలుక ఉన్న పాపయ్య కుంట చెరువు విస్తీర్ణం 2013 తర్వాత దాదాపు 8 ఎకరాల వరకు కుషించుకుపోయిందన్నారు. 2025 వచ్చేసరికి ఈపాపయ్య కుంట చెరువు విస్తీర్ణం 5 నుండి 6 ఎకరాలకు తగ్గిందని అధికారులు ,నాయకులు ఇప్పటికైనా పట్టించుకోకపోతే రాబోయే ఐదు సంవత్సరాల తర్వాత ఇక్కడ ఒక చెరువు ఉండేదట అని చెప్పుకుంటారని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో దాదాపు చిన్న, పెద్ద చెరువులు కలిపి దాదాపు 25 చెరువులు ఉంటాయని గుర్తు చేశారు. ఈ చెరువులకు ఫెన్సింగ్ వేసి కాపాడవలసిన ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ కమిషనర్ ఎందుకు చెరువులను కాపాడడం లేదని ప్రశ్నించారు. 2024 సెప్టెంబర్ లో పాపయ్య కుంట చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి దాదాపు 24 లక్షలు రూపాయలు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుండి కేటాయించారని చెబుతున్న అధికారులు ఇప్పటివరకు చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరగడంలేదన్నారు. మరి ఆ 24 లక్షలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో ఇక్కడున్న అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు, ప్రజలకు తెలిపాలని డిమాండ్ చేశారు. గతంలోనే చెరువు బఫర్ జోన్ లో అక్రమంగా కొన్ని అపార్ట్మెంట్స్ వెలసినప్పుడు వాటిని తూతూ మంత్రంగా కూల్చి వేస్తున్నామని ప్రకటించిన అధికారులు ఇప్పుడు అవే అపార్ట్మెంట్లు పూర్తీ అయ్యి అందులో ప్రజలు కూడా నివాసం ఉంటున్న పరిస్థితి నెలకొందన్నారు. రాత్రికి రాత్రి వివిధ బిల్డింగ్ మెటీరియల్ చెరువు పరిసర ప్రాంతాలలో వివిధ ట్రక్కు టాక్టర్ల ద్వారా తరలించి చదును చేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి వారిపైన కేసులు చేయాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు ప్రభుత్వ భూములు ఆక్రమణ కాకుండా కాపాడగలుగుతామని గతంలో ప్రజాప్రతినిధుల ఒత్తిడి ఉందని చెప్పిన స్థానిక రెవిన్యూ, మున్సిపల్ అధికారులు ఇప్పుడు పాలకమండలి లేదు కదా పూర్తి అధికారం ఇక్కడ ఉన్న అధికారుల చేతుల్లోనే ఉంది కదా మరి ఎందుకు సంబంధిత కబ్జాదారులపైన కేసులు పెట్టడం లేదో వారికే తెలియాలని, ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు మేల్కొని చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయడమే కాకుండా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి పాపాయ్య కుంట చెరువును కబ్జాల గురి రాకుండా కాపాడాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాస్ నాగరాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి రవియాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, సతీష్, కృష్ణ, పాండు, అంజి తదితరులు పాల్గొన్నారు.





## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే

# ఎస్సీ వర్గీకరణ ఆమోదం

-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

హైదరాబాద్, మార్చి 18 (ప్రజా కలం ప్రతినిధి)

మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ , ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది.అలాగే మాదిగ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు.డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు.న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు.మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని,అమరులకు జోహార్లు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు ,సంఘాలకు కృతజ్ఞతలు చెప్పారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు సిహెచ్ సోమశేఖర్ మాదిగ,తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బోర్ర బిక్షపతి మాదిగ,కవి రచయిత వేముల ఎల్లన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారపు శ్రీనివాస్ మాదిగ,ఎంఎస్ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు వీరపాకుల పరశురాం మాదిగ,రాష్ట్ర కార్యదర్శులు బైరపోగు శివ మాదిగ, దుప్పేల్లి అనీల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,హైదరబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ,సీనియర్ నాయకులు ఏడవెల్లి అజయ్ సామ్రాట్,కోల హరీష్ మాదిగ,దవు ఆదిత్య మాదిగ, ఈదుల రాజీవ్ ప్రదీప్ మాదిగ,అజయ్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.విద్యార్థి సంఘాల నాయకులు జంగిలీ దర్శన్,సుమంత్,వలిగొండ నరసింహ,తీగల శివ,మధుసూదన్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థామస్ హై స్కూల్ లో ఘనంగా విద్యార్థుల వీడ్కోలు వేడుకలు




మల్కాజిగిరి,మార్చ్18, ప్రజా (కలం ప్రతినిధి)

వినాయక నగర్ సెయింట్ థామస్ హై స్కూల్ లో కరెస్పాండెంట్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులైన రివరెండ్. ఫాదర్ సాజిబాబు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు (ఫారెవెల్ డే) కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులకు హాల్ టికెట్లను బహుమతులను అందజేసిన ఫాదర్ సాజిబాబు. విద్యార్థులు వారి యొక్క పాఠశాల విద్యాభ్యాస తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటు ఆనందంగా ఫారెవెల్ పార్టీ ని జరుపుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన సూచనలను సలహాలనిస్తూ అద్భుతమైన ప్రసంగాలు చేశారు.ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలి స్కూల్ కి, ఉపాధ్యలకు,తల్లితండ్రుల కు మంచిపేరు తీసుకురావాలి అని స్కూల్ కరెస్పాండంట్ సూచించారు.ఈ కార్యక్రమంలో క్లాస్ టీచర్ మేరీ జ్యోతి, టీచర్స్ సుబ్బలక్ష్మి, గ్లోరీ,అరుణ, మీనా, రాజశ్రీ, శ్యామల, సీరిన్ సూకసిన, అపర్ణ విద్యార్థులు శివ కేశవ, అభిలాష్,అమల మేరీ,ఆంజనేయులు,భాను, ఏవంగేలైన్,ఘనన చైతన్య, హరి చరణ్, జయశ్రీ, కాజల్ కుమార్,కార్తీక్,మీరా జాస్మిన్,మహాలక్ష్మి,మౌనిక, నరేష్,నికిత,ప్రణీత్ ,పావని, రమ్యశ్రీ, రహేమా,సఫియా ఫాతిమా,సంజన,సాయి సంకీర్తన, ఎన్. సంకీర్తన, సంజన,శ్రీజ, శ్రీనిధి,శ్రీలోకిత, సుప్రజ,తనీష్,త్రివేంతేజ, ఉధిత,ఉదయ్ కిరణ్, వికసిని, యోగేష్, యోగహన

## స్థానికేతరులను గెలిపిస్తే మహేశ్వరం

# అభివృద్ధి శూన్యం

- నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మహేశ్వరం నియోజకవర్గం కనుమరుగు

-మహేశ్వరం లో ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీ కలిపే విషయంలో సబితమ్మ చేసుకోవాలి

-అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలిసి ఫ్యూచర్ సిటీ జేఏసీ ఏర్పాటు

-మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్ ఒత్తుల

-మహేశ్వరం అభివృద్ధి కావాలంటే ప్రతి ఒక్కరు జేఏసీ లో భాగస్వామ్యం కావాలి

-ఎక్కడో దూరంగా ఉన్న కడ్తాల్ ఆమన్గల్ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో ఎలా కలుపుతారు

-దగ్గరలో ఉన్న మహేశ్వరం గ్రామాలను ఫ్యూచర్ సిటీలో ఎందుకు కలపలేదు

-మహేశ్వరం లో ఉన్న గ్రామాలను ఫ్యూచ లో కలపకపోతే ఉద్యమం

-మహేశ్వరం నాయకుల నిర్లక్ష్యం కారణంగానే మహేశ్వరానికి అన్యాయం

మహేశ్వరం లో ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపి వరకు పోరాటం ఆగదు




మహేశ్వరం, మార్చి 18
(ప్రజా కలం ప్రతినిధి)

నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మహేశ్వరం నియోజకవర్గం కనుమరుగు అవుతుందని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్ ఒత్తుల అన్నారు. మహేశ్వరం మండలంలో కర్నాటి మనోహర్ బిల్డింగ్ లో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశం సీనియర్ జర్నలిస్టు రఘుపతి అధ్యక్షతన నిర్వహించి అన్ని రాజకీయ పార్టీల నాయకులు జెండాలు పక్కన పెట్టి అఖిలపక్ష సమావేశంలో మంగళవారం రోజు ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయ కులు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కమ్యూనిస్టు పార్టీ నాయకులు బీఎస్పీ నాయకులు ఇతర మేధావులు రాజకీయ నాయకులు అందరూ కూడా మహేశ్వరంలో ప్రతి గ్రామం నుండి అన్ని పార్టీల మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్స్ ప్రతి ఒక్కరూ మహేశ్వరం మండలంలోని అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఒక నిర్ణయానికి రావడం జరిగింది మహేశ్వరం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలను కూడా ఫోర్త్ సిటీలో విలీనం చేస్తూ మరొక ప్రత్యేక జీవో తీసుకురావాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకపోవడానికి పూర్తిగా అందరూ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈ నిర్ణయానికి అందరూ అన్ని పార్టీల నాయకులు అన్ని పార్టీల్లో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు అందరు కూడా పనిచేయాలని మన మహేశ్వరం శంషాబాద్ ఎయిర్పోర్ట్ కూతవేటు దూరంలో ఉన్న మహేశ్వరంను ఫీచర్ సిటీలో కలపకుండా ఎక్కడో ఉన్న ఆమనగల్లును కలపడం జరుగుతుంది కాబట్టి మనము అందరము ఒక నిర్ణయానికి రావడం జరిగింది. మనము మన మహేశ్వరం ను కాపాడుకోవడానికి ఏ ఉద్యమానికైనా సిద్ధం కావాలి అని పార్టీలు జెండాలను పక్కనపెట్టి అందరం ఒక ఐక్యవేదిక ఏర్పాటు చేసి నేటి తరం కాకుండా మన పిల్లలు తరం కోసం ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించుకోవడం జరిగింది ఆయా పార్టీలో ఉన్నటువంటి కేంద్రంలో ఉన్నటువంటి మత్రుల దృష్టికి రాష్ట్రంలో ఉన్నటువంటి మంత్రులు దృష్టికి స్థానికంగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ దృష్టికి స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి దృష్టికి అతి తొందరలోనే తీసుకువెళ్లాలని ప్రతి ఒక్క గ్రామం నుండి పార్టీల జెండాలను పక్కనపెట్టి మన ఫోర్త్ సిటీ కోసం ప్రతి ఒక్క నాయకుడు కష్టపడి అవసరమైతే ఉద్యమాలకు ధర్నాలకు అరెస్టులకు వెనుకాడ వద్దని తెలిపారు మండల అఖిలపక్ష సమావేశంలో జేఏసీ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి జేఏసీ చైర్మన్ . కాంగ్రెస్ పార్టీ నుండి కాకి ఈశ్వర్. ఏ యాదయ్య. బిజెపి పార్టీ నుండి. బి పాపయ్య గౌడ్. టి యాదయ్య. కే జంగయ్య యాదవ్. బి ఆర్ ఎస్ పార్టీ నుండి . ఏ రాజు నాయక్. వీ యాదగిరి గౌడ్ . కే మనోహర్. కే చంద్రయ్య. సిపిఐ పార్టీ నుండి . బి దత్తు నాయక్. పల్నాటి యాదయ్య. సిపిఎం. ఎ రవికుమార్ . ఎస్పీ పార్టీ నుండి. కే శ్రీహరి. వి మల్లేష్ యాదవ్. జర్నలిస్టులు. డి యాదగిరి రెడ్డి. కే జగన్ మోహన్ రెడ్డి. కే రాజకుమార్. కాంగ్రెస్. కృష్ణా నాయక్. రాజు నాయక్. ప్రవీణ్. హెచ్ చంద్రయ్య. అంద్య నాయక్ . కంది రమేష్. ఏ గోపాల్. పాండు నాయక్. ఏనుగుల కౌసర్ రెడ్డి . వి రాముల నాయక్. కే దశరథ. కుండే వెంకటేష్. కొండోని రఘుపతి. రతన్. పి సుదర్శన్ యాదవ్ . శ్రావణ్ కుమార్. కమ్యూనికేషన్ ఇంచార్జి శివ నియమితులయ్యారు . ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రామచంద్ర గూడ కృష్ణ నాయక్, దేశ్యానాయక్, మన్సంపల్లి మల్లేష్ యాదవ్,మాజీ సర్పంచ్ కంది రమేష్ ,ఉపసర్పంచ్ బోమని నరసింహ యాదవ్,పబ్బ ఆంజనేయులు గౌడ్ , పబ్బా బాలరాజు గౌడ్ , కృష్ణ ,రమేష్, రమేష్ పద్మశాలి ఉప్పుగడ్డ తండ సేవలల్ కమిటీ చైర్మన్ సీతారాం నాయక్, కేసి తండ మాజీ ఎంపీపి సునీత ఆంధ్య నాయక్ ,రావినాయక్,ఎండి తండ గోపాల్ నాయక్,దయ్యలగుండ తండ గోపాల్ నాయక్, జంప్ల నాయక్ ,సేవ్య నాయక్,రవి నాయక్, అమీర్పేట్ ఆవుల యాదయ ,మాజీ సర్పంచ్ రాయప్ప , యాదగిరి గౌడ్ ,నాగిరెడ్డి పల్లి శివ కుమార్, దుబచెర్ల రాంరెడ్డి,కొల్లపడకల్ నందిగామ నరసింహ, అల్వాలరావి కుమార్, మహేశ్వరం బీమనపల్లి శ్రీనివాస్,పులిపాటి లక్ష్మణ్, ఎలె రాజు, రమేష్, కవకుంట్ల శ్రీనివాస్ , గదగుటి హరికృష్ణ జేఏసీకి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆటో యూనియన్ సలీం పూర్తి మద్దతు తెలిపారు అందులో భాగంగా నాయకులు కార్యకర్తలు ఈ అఖిలపక్ష సమావేశంలో పాల్గొని విజయవంతం చేశారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com